ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.01.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సంస్కరణలు, అభివృద్ధి పథకాల అమలును మెరుగుపరచడంలో ఐసిటి-ఎనేబుల్డ్ మల్టీ-మోడల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్ - ప్రగతి సమావేశం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన రెండు హైవే ప్రాజెక్టులు నాసిక్, అహల్యానగర్, సోలాపూర్, కర్నూలు పట్టణాలను మెరుగ్గా అనుసంధానిస్తాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.
3. 2026 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
4. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ రోజు దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం తెలియజేసింది.

-----------------------------

**PM - PRAGATHI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఐసిటి-ఎనేబుల్డ్ మల్టీ-మోడల్ ప్లాట్‌ఫామ్ ఫర్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్‌లీ ఇంప్లిమెంటేషన్ - ప్రగతి 50వ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో సహకార, సుపరిపాలన ప్రయాణంలో ఈ సమావేశం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ సమావేశంలో, రోడ్డు, రైల్వేలు, విద్యుత్, జల వనరులు, బొగ్గుతో సహా ఐదు

కీలక  రంగాల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను మోదీ సమీక్షించారు. మొత్తం 40 వేల కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులు ఐదు రాష్ట్రాలలో ఉన్నాయి.

గత దశాబ్దంలో, ప్రగతి కార్యక్రమం 85 లక్షల కోట్ల రూపాయలకు పైగా విలువైన ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో సహాయపడిందని ప్రధానమంత్రి అన్నారు. సంస్కరణల వేగానికి ఊతమిచ్చేందుకు, అభివృద్ధి పథకాల అమలును  మెరుగుపరిచేందుకు  ప్రగతి వంటి వేదికలు కీలకమని మోడీ అన్నారు.PM SHRI పథకం గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి...  పాఠశాల విద్యను భవిష్యత్తుకు అనుగుణంగా రూపదిద్దడంలో PM shri  పథకం జాతీయ ప్రమాణంగా మారాలని  చెప్పారు. ప్రధాన కార్యదర్శులు అందరూ పి.ఎం.శ్రీ పథకాన్ని నిశితంగా పర్యవేక్షించాలని మోడీ చెప్పారు.

**NSD**

---------------------------

**CABINET**

కేంద్ర మంత్రివర్గం రెండు హైవే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటిలో నాసిక్ - సోలాపూర్ కారిడార్, ఒడిశాలోని 326వ నెంబర్ జాతీయ రహదారి  విస్తరణ ఉన్నాయి. మహారాష్ట్రలో నాసిక్- సోలాపూర్-అక్కల్‌కోట్ కారిడార్ నిర్మాణానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 374 కిలోమీటర్ల హైవేను 19 వేల 142 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తారు. సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన ప్రాంతీయ నగరాలైన నాసిక్, అహల్యానగర్, సోలాపూర్, కర్నూలుకు అనుసందానాన్ని మెరుగు పరుస్తాయని తెలిపారు.

**(S/B ASHWINI VAISHNAW)**

ఒడిశాలోని 326వ నెంబర్ జాతీయ రహదారిలో ఉన్న ప్రస్తుత 2-లేన్ రహదారిని పేవ్డ్ షోల్డర్‌తో కూడిన 2-లేన్‌గా విస్తరించేందుకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 206 కిలోమీటర్ల పొడవు గల ఈ ప్రాజెక్టును పదిహేను వందల 26 కోట్ల  రూపాయలకు పైగా వ్యయంతో చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు దక్షిణ ఒడిశా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వైష్ణవ్ పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**PM – ROAD PROJECT**

కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన ఒడిశా 326వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ ప్రాజెక్టు ఒక కీలకమైన ప్రాజెక్టు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టు గజపతి, రాయగడ కోరాపుట్ లలో ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని, అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని , పర్యాటకం, పరిశ్రమలను పెంచుతుందని, అలాగే గిరిజన ప్రాంతాలలో సమ్మిళిత అభివృద్ధికి దోహదపడుతుందని ప్రధానమంత్రి చెప్పారు. మహారాష్ట్రలో కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన 6 లేన్ల నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ను PM గతిశక్తిలో భాగంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రధానమంత్రి వివరించారు. ఈ పరివర్తనాత్మక ప్రాజెక్ట్ ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, లాజిస్టిక్స్‌ను పెంచుతుందని తద్వారా ఆర్థిక వృద్ధి కి తోడ్పడుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**PREZ-NEW YEAR EVE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 నూతన సంవత్సరం సందర్భంగా దేశ, విదేశాలలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం - కొత్త శక్తికి, సానుకూల మార్పుకు ప్రతీక అని, ఇది ఆత్మపరిశీలన కొత్త సంకల్పాలకు ఒక అవకాశం కల్పిస్తుందని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత కలిగి ఉండాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. 2026 సంవత్సరం అందరికీ శాంతి, సంతోషం, శ్రేయస్సును తీసుకువస్తుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

---------------------------

**Shivraj Singh Chouhan**

కొత్తగా అమల్లోకి వచ్చిన వికసిత్ భారత్ – రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) 2025 చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) కింద పనిచేస్తున్న

కార్మికుల ఉపాధికి పూర్తి భద్రత కల్పిస్తుందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న MGNREGA అధికారుల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ స్థాయిలో నిర్వహించిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వారు వికసిత్ భారత్ – రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం, 2025 పట్ల ఉత్సాహం వ్యక్తం చేశారు. వేతనాలు, గౌరవ వేతనాల చెల్లింపులకు సంబంధించి అడిగిన  ప్రశ్నలకు చౌహాన్ సమాధానమిస్తూ... కొత్త చట్టంలోని కీలక అంశాలను వివరించారు. పరిపాలనా విభాగం కింద చేసే ఖర్చుల పరిమితిని గతంలో ఉన్న 6 శాతం నుండి 9 శాతానికి పెంచినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో 45 వేలకు పైగా ప్రాంతాల నుండి 2 లక్షల మందికి పైగా MGNREGA కార్మికులు పాల్గొన్నారని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

---------------------------

**RAJNADH SINGH**

అయోధ్యలో జరిగిన రామ్‌లాలా ప్రాణ ప్రతిష్ఠాపనతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రమంతా మతపరమైన, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మారిందని, రాముడి వైభవం దేశాన్ని మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ప్రకాశింపజేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. శ్రీ రామ జన్మభూమి ఆలయంలో రాముడి ప్రతిష్ఠాపన రెండవ వార్షికోత్సవ వేడుకల్లో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ శ్రీ రామ జన్మభూమి ఆలయంలో రాముడి దర్శనం చేసుకున్నారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య, శ్రీ రామ జన్మభూమి అన్నపూర్ణ ఆలయం శిఖరంపై ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించారు.  రెండు సంవత్సరాల క్రితం ఈ పవిత్ర స్థలంలో రాముడి పునఃప్రతిష్ఠ మొత్తం దేశానికి గర్వకారణమైన చారిత్రాత్మక క్షణమని రక్షణ మంత్రి అన్నారు.

ఆపరేషన్ సింధూర్ గురించి రక్షణ మంత్రి ప్రస్తావిస్తూ.. యుద్ధంలో కూడా భారత్ ధర్మాన్ని ఎప్పుడు వదులుకోకూడదని అన్నారు. రాముడు అందించిన ధర్మం బోధనలను మంత్రి

వివరించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత సైన్యం సంయమనం దృఢ సంకల్పంతో వ్యవహరించిందని చెప్పారు.

**NSD**

---------------------------

**RURAL DEVELOPMENT- LAND STACK PILOT**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని న్యూఢిల్లీలో ల్యాండ్ స్టాక్ పైలట్ రెవెన్యూ పదకోశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ఈ కార్యక్రమాలు భూ రికార్డులలో మరింత స్పష్టత, స్థిరత్వం, విశ్వాసాన్ని తీసుకురావడంపై దృష్టి సారిస్తాయని అన్నారు. ఇది కీలకమైన డేటాసెట్‌లను ఏకీకృతం చేస్తుందని, వివిధ భాషలలో భూమికి సంబంధించిన పదజాలాన్ని సరళీకరిస్తుందని మంత్రి తెలిపారు.

**NSD**

---------------------------

**HEALTH-NIMESULIDE BAN**

ఓరల్ గా తీసుకునే, నిమెసులైడ్ 100 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ ఉన్న అన్ని మందుల తయారీ, అమ్మకం, పంపిణీని ప్రభుత్వం నిషేధించింది. డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డుతో సంప్రదించి, దీనిని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 26A కింద నిషేధించినట్లు ఆరోగ్య కుటుంబ, సంక్షేమ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. నిమెసులైడ్ కలిగిన అన్ని నోటి మందుల వాడకం మానవులకు ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. నిమెసులైడ్ మందుకు సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని కూడా పేర్కొంది.

**NSD**

---------------------------

**IMD - WEATHER**

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, తూర్పు ఉత్తరప్రదేశ్, ఒడిశా, పంజాబ్ , పశ్చిమ రాజస్థాన్‌లలో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ

మేరకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. బీహార్, తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్ జార్ఖండ్‌లలో కూడా దట్టమైన పొగమంచు ఏర్పడుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఈశాన్య భారతదేశంలో ఇవే పరిస్థితులు నెలకొంటాయని IMD పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవుల్లో ఈదురుగాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

---------------------------

**RSS CHIEF**

రాయ్‌పూర్‌లోని అఖిల భారత వైద్య విద్య సంస్థ AIIMSలో నిర్వహించిన యువజన సంభాషణ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ అధినేత డాక్టర్ మోహన్ భగవత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత ఉద్యోగం , భవిష్యత్తు పై ఆకాంక్షలతో పాటు పర్యావరణం పట్ల తమ బాధ్యతను అర్థం చేసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

**NSD**

---------------------------

**PREZ-NEW YEAR EVE**

President Droupadi Murmu today extended her greetings to citizens of the country and abroad on the eve of New Year 2026. In her message, the President said that the New Year symbolises renewed energy and positive change, and serves as an opportunity for self-reflection and fresh resolutions. President Murmu urged everyone to strengthen their commitment to the nation’s development, social harmony, and environmental protection. The President expressed hope that 2026 will bring peace, happiness, and prosperity to all, and infuse new energy to build a stronger and more prosperous India.

## RURAL DEVELOPMENT- LAND STACK PILOT

Minister of State for Rural Development Dr Chandra Sekhar Pemmasani today launched the Land Stack Pilot and the Glossary of Revenue Terms book in New Delhi. During the event, the Minister said that these initiatives will focus on bringing greater clarity, consistency and confidence to land records. He added that this will also integrate the critical datasets and simplify land related terminology across languages, strengthening trust in India's land administration system.

## HEALTH-NIMESULIDE BAN

The government has prohibited the manufacturing, sale and distribution of all oral formulations containing Nimesulide above 100 mg with immediate effect. Ministry of Health and Family Welafre in a gazette notification said that the move is in consultation with the Drugs Technical Advisory Board and has been banned under section 26A of the Drugs and Cosmetics Act, 1940. It said that the use of all oral formulations containing Nimesulide is likely to involve risk to human beings. It added that safer alternatives to the Nimesulide drug is available in the market. Nimesulide is a nonsteroidal antiinflammatory drug which is widely used in the treatment of acute pain.

## IMD

The India Meteorological Department, IMD has issued orange alert for dense to very dense fog over Delhi, Haryana, Chandigarh, East Uttar Pradesh, Odisha, Punjab and West Rajasthan. The Met department has also predicted dense fog over Bihar, East Rajasthan, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh and Jharkhand. Similar conditions will prevail over Uttarakhand, West Bengal, Sikkim, West Uttar Pradesh and North-eastern India. The weather agency has also forecast thunderstorms and lightning with gusty winds over Andaman and Nicobar Islands. Meanwhile, the air quality in Delhi-NCR has been registered in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 388 as of 8 PM today.

**PM - PRAGATI**

Prime Minister Narendra Modi today chaired the 50th meeting of PRAGATI – the ICT-enabled multi-modal platform for Pro-Active Governance and Timely Implementation in New Delhi. This marked a significant milestone in a decade-long journey of cooperative, outcome-driven governance under the leadership of Prime Minister Modi. During the meeting, Mr Modi reviewed five critical infrastructure projects across sectors, including Road, Railways, Power, Water Resources, and Coal. These projects span five states, with a cumulative cost of more than 40 thousand crore rupees.

The Prime Minister said that in the last decade, PRAGATI led ecosystem has helped accelerate projects worth more than 85 lakh crore rupees. He stressed that PRAGATI is essential to sustain reform momentum and ensure delivery. He encouraged States to institutionalise PRAGATI-like mechanisms, especially for the social sector at the level of the Chief Secretary. He further stated that Long-Pending Projects have been completed in national interest.

During a review of PM SHRI scheme, Prime Minister emphasized that the PM SHRI scheme must become a national benchmark for holistic and future ready school education. He said that implementation should be outcome oriented rather than infrastructure centric. He asked all the Chief Secretaries to closely monitor the PM SHRI scheme. He further emphasized that efforts must be made for making PM SHRI schools benchmark for other schools of state government. He also suggested that Senior officers of the government should undertake field visits to evaluate the performance of PM SHRI schools.

**Cabinet**

The Union Cabinet today approved two highway projects – the Six Lane Nashik – Solapur corridor in Maharashtra and the widening and strengthening of NH 326 in Odisha. The Cabinet Committee on Economic Affairs has approved the Construction of a 6-lane greenfield access-controlled Nashik- Solapur-Akkalkot Corridor in the State of Maharashtra. The 374-kilometre highway will be built at a total Capital Cost of 19,142 crore rupees. Briefing the media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said this project will provide connectivity to important regional cities such as Nashik, Ahilyanagar, Solapur and Kurnool. This infrastructure is a significant step toward facilitating integrated transport infrastructure development under the PM Gatishakti National Master Plan principle.

The government also gave its nod to widening and strengthening the existing 2-Lane to 2-Lane with Paved Shoulder of NH-326 in Odisha. The total capital cost of the around 206-kilometre-long project is 1,526.21 crore rupees. Mr Vaishnaw said the upgradation of NH-326 will make travel faster, safer, and more reliable, resulting in overall development of southern Odisha. Mr Vaishnaw said the aspirational and tribal districts of Gajapati, Rayagada and Koraput will greatly benefit from this project due to the growth of economic activities. He said, it will provide direct connectivity to important national corridors,s including the Raipur – Visakhapatnam corridor and facilitate the movement of goods to Gopalpur Port and nearby industrial hubs. Improved road connectivity will directly benefit local communities, industries, educational institutions, and tourism centres by enhancing access to markets, healthcare, and employment opportunities.

**Rajnath**

Defence Minister Rajnath Singh today hoisted a flag at the Annapurna Temple in the Ram Temple complex and joined prayers on the occasion of the second anniversary of Pran Pratishtha. He was accompanied by Uttar

Pradesh Chief Minister Yogi Adityanath.Annapurna Temple is one of the seven temples in the Ram Temple complex. On the 25th of last month, Prime Minister Narendra Modi hoisted a saffron flag atop the Ram Temple, marking the formal completion of its construction. Before reaching the Ram Temple complex, Mr. Singh and Mr. Adityanath prayed at the Hanumangarhi Temple. An idol of Ram Lalla was consecrated at the temple on 22nd January 2024, during a ceremony led by Prime Minister Narendra Modi.

Akashvani's correspondent reports that the city of Lord Rama is filled with devotion as the second anniversary of Pranam Pratishtha of Ramlala is being celebrated in diverse forms. Today, many traditional rituals of Yagya Hawan and puja are being performed on the occasion of Pratishtha Dwadashi.Defence Minister Rajnath Singh and Chief Minister Yogi Adityanath, along with Saints, Dharmacharya and a large number of devotees, became witness of this historic moment. Defence Minister Rajnath Singh hoisted the flag on the summit of the Annapurna temple in Perkota today.Around 1200 saints of Ayodhya along with Ram devotees, have been invited to the event. Earlier, upon reaching Ayodhya, Defense Minister Rajnath Singh and Chief Minister Yogi Adityanath performed darshan puja at Hanumangarh temple also.

**Shivraj Singh Chouhan**

Rural Development Minister Shivraj Singh Chouhan today said that the employment of workers engaged in MGNREGA is fully secure under the newly enacted Viksit Bharat – Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) Act, 2025. The Minister said this while chairing a national-level interaction through video conferencing with representatives of MGNREGA functionaries serving across the country. During the interaction, they expressed enthusiasm and welcomed the Viksit Bharat – Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) Act, 2025. Addressing specific concerns raised about wages and honorarium disbursements, Mr Chouhan elaborated on key enhancements within the new framework. The Minister

noted that the ceiling for expenditure under the administrative head has been raised from the previous 6 percent to 9 percent. He added that this will enable State Governments to facilitate prompt and reliable payments to functionaries and will facilitate their overall service conditions, fostering a more supportive environment for rural development. Ministry of Rural Development said that over 2 lakh MGNREGA workers from over 45 thousand locations participated in the discussion.

**PM - MODI**

Prime Minister Narendra Modi has said that the Union Cabinet, which has approved the widening and strengthening of NH-326 in Odish,a is an important project. In a social media post, Mr Modi said that it will make travel faster and improve connectivity across Gajapati, Rayagada and Koraput. He said, the project will create employment opportunities, boost tourism and industry, as well as accelerate inclusive development in tribal areas. The Prime Minister also said that the 6-lane Nashik-Solapur-Akkalkot greenfield corridor approved by the Union Cabinet in Maharashtra is aligned with PM GatiShakti. In a social media post, Mr Modi said that this transformative project will cut travel time significantly, strengthen west-to-east connectivity, boost logistics and generate large-scale employment thereby powering economic growth.